Clause 4 was added to the Bill.

Clause 5.

Sri D. Seetharamayya : Mr. Speaker, Sir, I beg to move:

In Clause 5 delete the words "unlimited liability" wherever it occurs.

Sri D. Seetharamayya : Mr. Speaker Sir, I beg to move:

Delete the words "unlimited liability" wherever it occurs in this Bill.

Mr. Deputy Speaker : Amendments moved.

శ్రీ పి సుబ్బయ్య : అధ్యక్షా, దీనిలో unlimited liability అని వుంది. అసలు కోఆపరేటివ్ ప్రిన్సిపుల్సుకి విరుద్ధము. Limited liability వుంటేనే సహకార సంఘాలలోకి చాలామంది ప్రజలు రావడానికి వీలుగా వుంటుంది. Unlimited liability అనేసరికి మెంబర్సుయొక్క ఆస్థి పాస్థులను బట్టి ఎక్కువగాఇస్తే మిగిలిన వారిపైన ఆ భారము పడుతుందనే ఉద్దేశముతో చాల వరకు సభ్యత్వాన్ని కుంచించడానికి ప్రయత్నము చేస్తారు. Limited liability అయితే కంపెనీ అసెట్స్ ఎంతవరకు వుంటాయో అంతవరకే బాధ్యత వుంటుంది. కాబట్టి limited liability అని పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇకముందు రాబోయే సొసైటీలకయినా ఆవిధముగా చేసుకొంటే బాగుంటుంది అని మంత్రిగారు చర్చకు సమాధాన మిస్తూ కలవు ఇచ్చారు. ఇకముందుకాకుండా ఈ బిల్లును ఇప్పుడు pass చేసుకుంటున్నాము కనుక దీనిలోనే నమోదు చేసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Techno-Economic Survey వారు This sector has retarded the growth of cooperative finances to a significant extent, and under such a system the membership is limited to a few when the liability is unlimited. అని చెప్పారు. Limited liability ఉంటేనే ఈ సహకార ఉద్యమములో చాలమంది చేరడానికి అవకాశము వుంటుందని Rural Credit Survey వారు

చెప్పారు. Unlimited liability ఎక్కడున్నప్పటికి తీసివేసి limited liability ఆని పెడితేనే బాగుంటుందని సవరణ చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఒప్పుకోడానికి కొంచెం కష్టంగా ఉంది. ఎందుకంటే ఇప్పుడు complete గా unlimited liability తీసివేయాలంటున్నారు. ఇప్పుడు చాలావరకు unlimited liability తో ఉన్నాయి. Against possible mismanagement guard' అని వుంది, ఇదివరకు మనవి చేసినట్లు unlimited liabity ని మొత్తం ఒక్క stroke తో తీసివేయలేము. Financing Banks—అప్పులు ఇచ్చే Banks—వీటి అభిప్రాయం కూడా కనుక్కోవలసిన అవసరం వుంది. కాని ముందు వచ్చేటటువంటి societies కు సాధ్యమైనంత వరకు limited liability అని ప్రవేశ పెట్టుకోవచ్చు—దానికి ఆక్షేపణ ఏమీ లేదని, నేను నా opening remarks లో చెప్పాను—ఇప్పుడు ఈ unlimited liability ని altogether Act లో నుండి తీసివేయాలంటే అసందర్భంగా వుంటుంది.—

Mr. Deputy Speaker : The question is :

In Clause 5 delete the words "unlimited liability wherever it occurs."

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is:

Delete the words "unlimited liability" wherever it occurs in this Bill.

The amendment negatived.

Mr. Deputy Speaker : The question is:

That Clause 5 do stand part of the Bill.

The motion was adopted.

Clause 5 was added to the Bill.

Clause 6.

Sri A. Venkateswara Rao: Mr. Speaker, Sir, I beg to move:

In sub-clause (2) (b) of Clause 6, for the figure "10" substitute the figure "12".

Sri K. Mara Reddy : Mr. Speaker, Sir, I beg to move:

In sub-clause (2) (b) of Clause 6 for the figure "10" substitute the figure "20".

Sri Vavilala Gopalakrishnayya: Mr. Speaker, Sir I beg to move:

In sub-clause (2) (b) of Clause 6 for the figure "10" substitute the figure "5"

Sri. Poola Subbiah : Mr. Speaker, Sir, I beg to move:

Add the following at the end of sub-clause (2) (b) of Clause 6.

"And they should not belong to one family alone".

Add the following proviso to sub-clause (2) (b) of clause 6 "Provided that due publicity shall be given as prescribed inviting eligible persons to sign the application for the registration of the society."

Sri Vavilala Gopalakrishnayya : Mr. Speaker, Sir, I beg to move :

In sub-clause (2) (c) of Clause 6 delete the words "or immovable property".

Sri Pillalamarri Venkateswarulu : Mr. Speaker, Sir, I beg to move:

In sub-clause (2) (c) of Clause 6 delete the words "or group of villages"

Sri A. Venkateswara Rao : Mr. Speaker, Sir, I beg to move :

In sub-clause (2) (c) of clause 6, delete the words "or belong to the same class or pursue the same occūpation."

Sri A. Venkateswara Rao: Mr. Speaker, Sir; I beg to move :

Delete the proviso to sub-clause (2) of Clause 6.

Mr. Deputy Speaker : Amendments moved.

Sri A. Venkateswara Rao : As far as Section 6 is concerned there are two amendments given by me, one being with regard to figure "10". The intention of my amendment is that it should be "12" because recently our Finance Minister had said that as far as cooperative farming societites are concerned at least there must be 12 members, if the cooperative societies should come within the provisions of the Act. Naturally this figure must be increased so as to attract the cooperative farming societies

As far as societies with unlimited liability are concerned, it is said that the member must reside in the village and own property. The proviso to Clause 6 (2) (c) says that in the case of a society with unlimited liability, the members shall reside in the same village, town or group of villages. Any member residing outside the area of operation, but owning some property, agricultural land, may obtain loans. But when this clause is there, naturally he must reside in the village. He cannot carry on any other business or profession apart from agriculture. He cannot be outside the area of operation. When we are going in for the societies with unlimited liability, naturally this clause is also unnecessary. In the same way, where the objects of the society include the raising funds to be lent to its members and where all the applicants are individuals, the applicants shall reside or own immove-

able property in the same town, village or group of villages or belong to the same class or pursue the same occupation."

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, 6 (C) లో village or group of villages అని వుంది. మంత్రిగారు ఒక గ్రామానికి ఒకే సొసైటీ అనే సిద్ధాంతాన్ని అంగీకరించారు. ఇక్కడ group of villages అని అన్నారు. ఒక గ్రామంలో ఒక సొసైటీ పెట్టవచ్చునని ఉంది. కృష్ణాజిల్లా బెజవాడ తాలూకాలో మూడు గ్రామాలకు ఒక సొసైటీ ఉంది. ఆ గ్రామాలను చేర్చి మూడు సొసైటీలను పెట్టుకోవాలంటే యిబ్బందిగా ఉంది. నేను కోరేది ఏమిటి అంటే group అనేది గాక, ఒక గ్రామానికి ఒక సొసైటీ అనేది ఉంచాలని. మంత్రిగారుకూడ అదే విధంగానే అర్థంతీశారు. అందువల్ల నేను వారిని కోరేది ఏమిటంటే, ఒక గ్రామానికి ఒక సొసైటీ అనే సిద్ధాంతాన్ని వారు అంగీకరించారు. దానికి అనుగుణంగానే ఈ అమెండ్ మెంటును తెచ్చాము. ఒక గ్రామానికి ఒక సొసైటీ అనే సిద్ధాంతాన్ని అంగీకరించడం జరిగింది. Group of villages అనే మాట తీసివేయాలని కోరుతున్నాను. "Belong to same class or pursue the same occupation" అని ఉంది, దానిని కూడ తీసివేయవచ్చు. చిన్న వృత్తులను చేసుకోవచ్చు. చేతివృత్తులు చేసుకోవచ్చు. కాని same class, same occupation అనేది తీసి వేయడం మంచిది. మంత్రిగారు చెప్పే సిద్ధాంతానికి అనుగుణంగానే group of villages తీసి వేయాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : 6 వ clause acquisition for registration of Societies అని వుంది, Society ని register చేయడానికి ఏఏ షరతులు ఉండాలి, ఏ పద్ధతి వుండాలి అనే పద్ధతిమీద ఈ clause intend అయి వుంది. ఇప్పుడు ఎన్ని types of societies develop అవుతున్నాయో దృష్టిలో పెట్టుకోవలసి వుంటుంది. ముఖ్యంగా loans ఇవ్వడం-పుచ్చుకోవడం-చేసే societies యొక్క నిర్మాణం ఏవిధంగా వుండాలనేది ఆలోచించ వలసిన అవసరం వుంది. అనేక societies, Housing societies, Fishermen societies. దగ్గరనుండి field labour cooperative society వరకు ఉంటున్నాయి, వీటన్నిటిని separate గా deal చేస్తే బాగుంటుందని నాఅభిప్రాయం. కానిఅలా చేయలేదు. దానిలో అయినాసరే విశాలంగా registration refuse చేసేందుకు Registrar కు అవకాశం లేకుండా చేసేదానికి clause ఏమన్నా draft చేయబడిందా అంటే అలా అగుపడడం లేదు. ఇదేదో హడావిడిగా వ్రాసిన clause

లాగా వుంది గాని time తీసుకొని జాగ్రత్తగా పూర్వం దానిని copy కొట్టడం అనే కార్యక్రమం కాకుండా, మదరాసు Act ను copy చేసే పద్ధతిని వదిలేసి దీనిని తిరిగి redraft చేసుకోడానికి పూనుకున్నారాఅంటే అదీ చేయలేదు-saving clause అన్నారు, property అన్నారు, అన్నీ తీసుకువచ్చి పెట్టారు. Government interference లేదనుకోండి. ప్రశ్నోత్తర సందర్భములో కూడా interference లేనట్టు ద్యోతకం అవుతుంది. కాని కొంతమంది ఉన్నట్లుకూడా భావిస్తున్నారు. అలాంటప్పుడు పీటన్నిటికి ఆస్కారం లేకుండా చేయాలి. ఏరకంగా వుండాలి ? ఒక Loan society ఉందనుకోండి. property లేనివారు, సెంటో గుంటో ఉన్నవారు ఈ saving clause క్రిందరారు, కొత్తెయంటూ, cancel చేసే అవకాశం మాత్రం దానిలో వుంది. కనీసం చట్టం చేసేటప్పుడు ఇటు వంటివి లేకుండా చేయవలసిన అవసరం వుంది. తరువాత group of villages మాత్రం చాలా బాధాకరముగా ఉందని అందరు అనుభవముతో చెబుతున్నారు. పొరపాటుగా రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక పెద్ద society ని పెట్టారు. తరువాత తప్పు తెలుసుకొని ఈ పెద్ద societies పనికిరావని, ప్రతిగ్రామానికి ఒక society ఉండాలనే నిర్ణయానికి వచ్చారు, మూడు, నాలుగు సంవత్సరాలైనా ఈనాటి వరకు ఆ నిర్ణయాన్ని అమలు జరుపలేదు. ఆ societies లో ఉండేవారు వేరే గ్రామస్థులు—మేము విడిపోయి వేరే society పెట్టుకుంటామని ఎన్ని అర్జీలు ఇచ్చినప్పటికి అంగీకరించడం జరుగలేదు. ఒక పెద్ద గ్రామం అయినప్పుడు ఎక్కువ సభ్యులు ఆగ్రామములోనే ఉంటారు; మిగతా చోట్ల వుండే తక్కువమంది సభ్యులు కలవడానికి వీలులేకుండా వుంటుంది, అందుపల్ల principle గా ప్రతి village కి ఒక society పెట్టాలనేది వుంది. All India level లో cooperative Ministers conferencc జరిగినప్పుడు దానిలో ఈ సూత్రం అంగీకరించారు. పోనీ ఆ సూత్రం పనికిరాదని చెప్పివుంటే మాకు అర్థం అయ్యేది. అక్కడేమో మన మంత్రులు కూడా అంగీకరించారు—దానిని అమలు జరుపుతారనుకుంటూ మోసపోవడం జరుగుతున్నది. Act వచ్చేసరికి అక్కడ అంగీకరించిన సూత్రాలను అమలు జరుపడంలేదు; All India level లో జరిగిన Cooperative Ministers సమావేశాలలో ఏ తీర్మానం అయితే చేశారో ఆ తీర్మానాన్ని చట్టంలో క్రోడీకరించకపోతే ఈ 280 amendments దేనికి ? ఈ clause దేనికి? ఈ select committee దేనికి? ఈ చర్చ దేనికి? మీరు తీసుకున్న నిర్ణయాలను క్రోడీకరింప చేయకుండా ఈ రోజు వున్న పరిస్థితులను reflect చేయకుండా copy కొట్టే చట్టాలు అనవసరం. అధ్యక్షా! అందువల్ల ఈgroup of villages clause (C) ని split చేసి Registrar గారికి register చేయకుండా వుండేం

దుకు అవకాశాలు కల్పించే సూత్రాలనుకూడా దీనినుండి తొలిగించ వలసినదిగా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri K. Mara Reddy (Rajampet): I gave an amendment to Clause 6. Clause 6 (2) (b) says "where all the applicants are individuals, the number of applicants shall not be less than 10 and every one of them shall be eligible to become a member": There is a possibility for some individuals to retain the societies unless the membership is increased to 20. For example in Singareddipalli they have sent a petition to the Minister and it is pending. To avoid such cases in future at least, the number must be increased to 20. The next amendment I gave is to add the following at the end of sub-clause (2) (b) of Clause 6:

"and they should not belong to one family alone". This is given with a view to prohibit one single family to have the use of the Society.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, Immovable property వుండాలని చెప్పారు. అయితే or అని ఉందనుకోండి. దీనిలో or అంటే ఇదికాని అదికాని అని దాని ఉద్దేశ్యమేమోతుందంటే ఏ ఊరులో అయితే ఒకతనికి Immovable property ఉంటుందో అక్కడ Committee member అవుతాడు, దానివల్ల కారణము ఏమి వస్తుందంటే ఆ ఊరుతో సంబంధం లేనివాడికి పొలం మాత్రం వుంటే, property criteria గా అతనికి హక్కు వచ్చేటప్పటికల్లా, ఊరులో ఉండాలనే basis కు అభ్యంతర పెట్టినవాడుఅవుతాడు-అతను member గా ఉండడానికి వీలు లేకుండా పోతుందేమోనంటే అతని residence వుంటే member గా ఒప్పుకుంటున్నాము. అందువల్ల ఆ residence ఉన్నవాడుమాత్రమే member కావాలి కాని property అనేది base గా వుండకూడదు- అయితే వారు ఇంకొకటి చెప్పవచ్చు property లేనివాడికి residency membership వుందికదా అన్యాయం జరుగలేదు అని residence వున్నంతమాత్రాన membership వస్తుంది. కాని property వున్నంతమాత్రాన వచ్చేటట్లుగా అయితే, ఆ ఊరులో లేనివాడు, ఏ ఊరులోనూ కాపురం చేస్తున్నవాడు, అక్కడ సొసైటీలో president గానో, ఇంకోవిధంగానో, రావాలనే ఎత్తుగడలలో మొట్ట

మొదటినుంచీ ప్రారంభించి సొసైటీ పనులు జరుగకుండా తను ఎక్కడ వుంటాడో ఆ ఊరులోనే కాగితాలు పట్టుకొని membership అర్హతమాత్రం దానిలో సంపాదిస్తాడు– అయిదుగురు అని పెట్టారు– ఇప్పుడున్నటువంటి set up లో అయిదు చాలా చిన్న సంఖ్య అని అంటారు– కాని కొన్ని సందర్భాలలో new type of societies వచ్చినప్పుడు, అసలు new idea వచ్చినప్పుడు, ఎవరు సంతకం చేయరు. అందుపల్ల idea యివ్వడానికి study చేసి వచ్చినవారు వస్తే, membership కావాలంటే 10 మంది పెట్టుకోండి, ఎంతమందినైన పెట్టుకోండి. Application కు కూడా 10 మంది 12 మంది కావాలనడం సరైనది కాదు. societies కు కావాలంటే పెట్టుకోవచ్చు- property qualification వల్ల encroachment అన్నివిధాల పెత్తనం చేయడానికి అవకాశం వుంటుంది. ఆ పెత్తనం పోవాలంటే ఇది కొద్దిగా తీస్తే ఉపయోగపడుతుందేమోనని.

శ్రీ జి. సి. వెంకన్న : అధ్యక్షా, దీనిలో provided that due publicity shall be given as prescribed inviting eligible persons to sign the application for the registration of the society అని ఎందుకు పెట్టానంటే, ఈ సహకార సంఘాలు ఎవరికి తెలియకుండా Registration జరిగిపోవడం చాలదండి– Registration కావడం, దీనిపై Registrar పోయి stop చేయడం లేకపోతే మంత్రిగారిని చూసి sray order తేవడం, ఇవన్నీ జరుగుతున్నాయి- కాబట్టి చాలా మోసం జరుగుతుంది. పది మందిని విడిస్తే, ఎవరికి కూడా, ఎక్కడ ఏమి సహకార సంఘం వచ్చిందో తెలియకుండా; Registration జరిగిపోతుంది. ఉదాహరణకు ఉరవకొండ సొసైటీ ఉంది. ఆ సొసైటీ మొదట కొన్నాళ్లు పని చేసింది. తర్వాత ఆ సొసైటీకి special officer వేశారు. ఆ special officer అయిన తర్వాత Nominated Board ను వేశారు. తర్వాత -supersede చేశారు. సంపాదించిన ఆస్తిని అమ్మివేశారు. ఆ సొసైటీ పోయింది. ఆ తరువాత మళ్లీ సొసైటీ ఏర్పడింది. అది ఏర్పడిన సంగతి ఎవరికి తెలియదు. ఏర్పడిందిగాని పనిచేయలేదు. మరి దానిని కూడా supersede చేశారు. Supersede చేసిన తర్వాత ఇప్పుడు ఏమి చేశారు ? మళ్లీ దానిని liquidate చేసి revival చేశారు. ఇవన్నీ ఎవరికీ తెలియవు. ఈ revival చేసి మొదట వున్న management నే తీసుకవచ్చారు. Publicity లేకపోవడంవల్ల ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి- ఈ publicity లేకపోవడంవల్ల రహస్యంగా జరుగడాని అవకాశాలున్నాయి. Board of management వచ్చిన తర్వాత ఎవరన్నా చేరుతానని application పెడితే చేర్చుకోరు. కాబట్టి ఏమైనావారే

ఈ మోసం జరుగకుండా చూడాలంటే, కనీసం జిల్లా పత్రికలలోనో, district gazette లోనో, ఫలానా సొసైటీని ఏర్పాటు చేస్తున్నామని, Registrar గారు advertise చేస్తే ప్రజలందరికి తెలుస్తుంది. ఇటువంటి మోసం జరుగడానికి అవకాశం లేకుండా పోతుంది కాబట్టి ఈ clause ను add చేయమని కోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య : అధ్యక్షా, నా amendment ఈ విధంగా ఉన్నది. "and they should not belong to one family alone." ఇది చాలా simple గాను, reasonable గాను ఉన్నది. మంత్రిగారు సులభంగా ఆమోదించ వచ్చు. ఇప్పుడు మన అనుభవములో చూస్తున్నాము దొంగచాటుగా register చేసుకొని ఈ సొసైటీలను ఒక కుటుంబము లేక ఒక పెత్తందారో నడుపుతున్నారు. ఆ విధంగా ఒక సొసైటీ దొంగచాటుగా ఏర్పాటు చేసుకున్నారంటే, ఇతరులకు లేకుండా, అతనికే దానిమీద monopoly వస్తుంది కదా. ఒకసారి ఆ area of operation నిర్ణయిస్తూ సొసైటీ ఏర్పడిన తరువాత ఇంకొక సొసైటీ ఆ area లో రావడానికి వీలులేదు. ఒక కుటుంబంలో ఒక మనిషే తన కుటుంబంలో ఉండేటటువంటి పదిమందిని చేర్చి ఒక సొసైటీ పెట్టిన తరువాత, ఇతరులకు అవకాశం లేకుంటే, loans అవి తీసుకోవాలంటే ఈ సొసైటీ వాళ్ళ మెహర్బానీ మీద ఆధారపడవలసి యుంటుంది. దాని వలన, ఈ సహకారోద్యమం అందరికి సమానంగా ఉపయోగ పడుతుంది అనేదాని spirit పోతుంది. కాబట్టి ఒక కుటుంబములోనే పదిమంది members ఉండ కూడదు అనేటటువంటిది చాలా simple proposition: కనుక దీనిని ఒప్పుకొంటే చాలా బాగుంటుంది.

రెండవది, ఆవిధముగా మంత్రిగారికి ఇష్టము లేకపోతే Provided that due publicity shall be given as prescribed inviting eligible persons to sign the application for the registration of the Societies. అట్లా మీరు చేర్చాలనుకుంటే, చేరదలుచుకొన్న వారందరు దాంట్లో సభ్యులుగా చేరండని అన్నట్లయితే, ఆ గ్రామంలో ఉండేటటువంటి అందరికి అది ఉపయోగకరంగా ఉంటుంది. వాళ్ళంతా అందులో సభ్యులుగా చేరుతారు. కాబట్టి ఈ cooperative movement లో ఉన్నటువంటి ఆ spirit ను తీసుకు

రావడానికి, "due publicity" అనేది చాలా అవసరము. Society start చేస్తామని publicity ఇవ్వడం చాలా అవసరము. అందుకని ఈ clause కు ఈ proviso add చేస్తే ఆ clause యొక్క ప్రయోజనం చాలా మందికి కలుగుతుందని భావిస్తూ ఈ amendment ను ఆంగీకరింప వలెనని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా: చాలామంది సవరణలు ఇచ్చారు. గోపాలకృష్ణయ్యగారేమో ఉన్న 10 ని 5 కు తగ్గించమని అన్నారు. ఒకరు 12 చేయమని, ఇంకొకరు 20 చేయమని అన్నారు. కాని మేము ఎందుకు 10 పెట్టామంటే, అది మామూలుగా వస్తున్నటు వంటిది. ఇతర రాష్ట్రాలలో కూడా 10 నే ఒప్పుకున్నారు. అయినా 9 వుండ వలెనా, 10 ఉండవలెనా అనేది పెద్దవిషయం కాదు. అది అన్ని చట్టాలలో ఉన్నటు వంటిది. మొట్టమొదట నుంచి వస్తున్నటువంటిదని పెట్టుకొన్నాము. అయితే పూల సుబ్బయ్యగారు, దేశపాండేగారు చెప్పుతూ ఈ 10 మంది కూడా ఒకటే కుటుంబానికి చెందినవారుగా ఉండకూడదని అన్నారు. బహుశా ఆ 10 కూడా 1, 2 కుటుంబములకు చెందినవారే వస్తారనే టటువంటి అనుమానం ఉండవచ్చు. అందుకని ఆ spirit ను నేను ఒప్పుకుంటున్నాను. అ విధంగా కమ్యూనిష్టు పార్టి, స్వతంత్ర పార్టి వారు "they should not belong to one family" అని ఇచ్చినటువంటి ఆ spirit తో నేను ఏకీభవిస్తూ, ఆది అట్లా పెడితే బాగా లేదని వారు చెప్పిన spirit తోనే, నేను, తమ permission తో, clause 2 (b) కి ఈ విధంగా సవరణ move చేయాలని అనుకొంటున్నాను.

Where all the applicants are individuals, the number bf applicants shall not be less than ten, each of such applicants being a member of a different family and every one of such applicants shall possess the eligibility for admission as a member under sub-section (1) of Section 19.

అంటే, ఒక family లోనే ఉంటారని గౌరవసభ్యులు ఏదైతే అనుకొన్నారో, అటువంటిది జరగకుండా, separate family నుంచి ఉండడానికిగాను, నేను ఈ amendment ఇస్తున్నాను.

Sir, I beg to move-

"For item (b) of sub-clause (2) of clause 6 the following shall be substituted"

"6 (2) (b) : Where all the applicants are individuals the number of applicants shall not be less than ten, each being a member of a different family and every one of them shall possess eligibility to become a member under sub-Section (1) of section 19.

Explanation : For the purposes of this section, the expression "member of a family' means. a wife, husband, father, mother, grand father, grand mother, step-father, step mother, son, daughter, step son, step-daughter, grand son, grand daughter, brother, sister, half brother, half sister, and wife of brother or half brother"

Mr. Deputy Speaker : Amendment moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అంతవరకు ఒప్పుకొన్నాను. ఇక తక్కినవి ఒప్పుకోవడం కష్టమండి. Group of villages అనేది కూడా కష్టము. ఎందుకంటె కొన్ని చిన్నచిన్న గ్రామాలు ఉంటాయి. ఇప్పుడు పద్ధతికూడా thousand population ఉండాలి. Economic గా కొంత లయబిలిటీ ఉండాలని 200, 300, ఇట్లా population ఉండేటటువంటి villages ఉన్నప్పుడు, groups of villages అనే idea రావలసి వస్తుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : పోనీ లయబిలిటీ ఉండడానికి అవకాశము ఉన్నట్లయితే, each village shall have a separate society అని ఉండవచ్చు కదా !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Each village అన్నప్పుడు అవన్నీ సెక్షన్ 19 వచ్చినప్పుడు ఆలోచిస్తాము.

ఇంకొక ముఖ్యమైన amendmant ఒకటి చెప్పారు, publicity ఉండాలని. ఆ విషయం ఉరవకొండ స్నేహితులు, మరి పూల సుబ్బయ్యగారు చెప్పారు. కాని వెనుక ఉన్నటువంటి పరిస్థితులు కొంచము న్యాయంగానే ఉన్నాయి. ఎవరైనా ఒక సొసైటీని registcr చేసుకుంటే, ఆ సొసైటీని register చేసినంత మాత్రాన ఆ promoters కు management ఇచ్చేటటువంటిది మూడు నెలలే. దానితో అనేకమంది సభ్యులు కావచ్చు. ఎవరికి కావలసివస్తే వారంతా మెంబర్సుకావచ్చు. ఆ విధంగా open membership ఉండనే ఉంది. కాబట్టి దీనిదృష్ట్యా అది అనవసరమై పోతోంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈ గ్రామాల సంగతి చెప్పి వలసి వచ్చినప్పుడు, నెల్లూరుగారు ఒక point clear గా చెప్పారు. ఇండియాలో ప్రతి గ్రామానికి ఒక పంచాయితీ, ఒక cooperative society, ఒక School ఉండాలన్నారు. పంచాయితీ ఏమో వారు ఒప్పుకోలేదు, cooperativc విషయం వచ్చేటప్పటికి వీరు ఒప్పుకొనేటట్లు లేరు, మిగిలింది ఒక school ఉన్నది. అందుపల్ల నెల్లూరుగారు ఏ ఆశయంతో అయితే అది చెప్పారో, దానికి వ్యతిరేకంగా ఈ బిల్లు తీసుకు రావడానికి ఉద్దేశిస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : చాలా బొరపాటండి. నెల్లూరుగారు చెప్పింది ఒకటి, మనము చెప్పేది ఒకటి. కాళిదాసు గారు ఒకటి చెబితే మనము చెప్పేది ఒకటి. నెల్లూరుగారు గ్రామానికి ఒకటి ఉండాలని అన్నారు అంతే; ఇళ్లు ఒక చోట ఉంటే అక్కడ పెట్టమని చెప్పలేదు, అది గ్రామం కావచ్చు: ఉన్నదేమిటంటె, ప్రతి Revcnuc villagc లో సాధ్యమైనంత వరకు లయబిలిటీ ఉన్నట్లయితే, అక్కడ చేయమని చెప్పారు. కాని ప్రతి 5 ఇళ్ళకు, 8 ఇళ్ళకు ఒక society పెట్టమని చెప్పలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : 10 మంది మెంబర్స్‌తో సొసైటీ పెట్టవచ్చునన్నారు. అయితే 10 మంది మెంబర్స్ ఉండటానికి వీలైన గ్రామాలలో పెట్టించండి. 10 మంది మెంబర్సు చేరడానికి అవకాశం ఉన్న ఊరు గ్రామం క్రిందకు వస్తుంది కదా ?

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : కో-ఆపరేటివ్ ఫార్మింగుకు 12 మంది కావాలంటున్నారు. ఇక్కడ 10 మంది కావాలంటున్నారు. ఏది ఒప్పుకోవాలి ?

శ్రీ జి. సి. వెంకన్న : మంత్రిగారు publicity ఇచ్చేదానికి ఏమి నష్టం ఉన్నది ? 10 మందితో రిజిస్ట్రేషన్ అయిన తరువాత మూడు, నాలుగు నెలల వరకు తమకు ఇష్టం వచ్చిన వారిని చేర్చుకుంటారు. చేర్చుకోనివారు రిజిస్ట్రారు దాకా అప్పీలుకు పోవాలి. అందులో కష్టాలు ఉంటాయి, అందుకని publicity ఇచ్చేదానిలో గవర్నమెంటుకు నష్టంఏమిటి?

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఎక్కడైతే పంచాయితీ ఉన్నదో ఆ గ్రామానికి ఒక కో-అపరేటివ్ సొసైటీ ఉండటానికి మంత్రిగారు అంగీకరిస్తారా ? Viable గా ఉండాలంటే పంచాయితీ గ్రామంలో 500, 1000 జనాభా వుంటారు కాబట్టి ఆ గ్రామానికి ఇస్తారా ?

श्री रामचन्द्रराव देशपांडे : अध्यक्ष महोदय। मैं इस धारा ६ उपधारा २ बी. के संबंध में कुछ कहना चाहता हूं जिसमें कहागया है कि

"Where all the applicants are individuals,the number of applicants shall not be less than 10 and every one of them shall be eligible to become a member."

जब कोअी दस आदमी मिलकर अरज़ी देते हैं तो उसमें हर एक मेम्बर बनसता है। तो इसमें काफी गुनजाइश पैदा होगई है। होसकता है कि एक ही कुटुम्ब या एक ही घर के लोग मिलकर बाप बेटे भाई मिलकर एक कोआप्रेट्यु सूसाइटी बनालें। इस प्रकार इस धारा का दुरूपयोग होसकता है। क्योंकि सरकार से भी पैसा मिलता है। और इस तरह हो तो लोग इस मुवमेंटं ही को नाकाम करदेंगे। इस लिये मैं समझताहूं कि श्री पी. राजगोपाल नाइडु आदि ने जो संशोधन १२ दिया है वह ठीक है, मैं उसका समर्थन करते हुअे कुछ सूचना करना चाहता हूं। वह यह कि क्लाज़ (बी) के साथ एक्सप्लेनेशेन या प्राविज़ो के रूप मे यह लगादिया जाये कि :

Add after sub-clause(b)of clause 2 stating as follows: "Provided that such applicants should not be more than two from one and the same family."

तो मैं समझता हूं कि रेजिसट्रेशन में एक ही कुटुम्ब के दो से अधिक आदमी मेम्बर न बनसकेंगे। और इस प्रकार इस बिल का उद्देश्य पूरा होसकता है। यदि अैसा न हो तो सरकार का पैसा दुरूपयोग किया जायेगा और कोआप्रेट्यु मुवमेंट का सिद्धान्त भी पूरा न होसकेंगा।।

I will only read just one line. What Mr. Vavilala Gopalakrishnayya has said is this .....

Sri K. Brahmananda Reddy : How is it going to help us, because there is a priniciple that is being evolved in this? What Mr. Nehru said is that we should aim at small co-operatives without official interference. This is what he has said at the Third Congress of the Co-operatives. In the context of this only, as a principle he has said this.

Mr. Deputy Speaker: I will now put the amendments to vote: The question is:

"In sub-clause,(2) (b) of clause 6 for the figure '10' substitute the figure '12'

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is:

"In sub-clause (2) (b) of clause 6 for the figure '10' substitute the figure '20'

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is :

"In sub-clause (2) (b) of clause 6 for the figure '10' substitute the figure '5'."

The amendment was negatived.

Sri P. Subbaiah: I beg leave of the House to withdraw the amendment (No. 12)

The amendment was, by leave of the House, withdrawn.

Mr. Deputy Speaker . The question is :

"Add the following proviso to sub-clause (2) (b) of clause 6.

'Provided that due publicity shall be given as prescribed inviting eligible persons to sign the application for the registration of the society."

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is:

"In sub-clause (2) (c) of clause 6 delete the words, 'or Immovable property'.

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is :

"In sub-clause (2) (c) of clause 6 delete the words 'or group of villages'."

The amendment was declared negatived.

Sri Pillalamarri Venkateswarlu : demanded a poll and the House divided thus.

Ayes : 38; *Noes:* 76;

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is:

"In sub-clause (2) (c) of clause 6 delete the words 'or belong to the same class or pursue the same occupation."

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is :

"Delete the proviso to sub-clause (2) of clause 6."

The amendment was negatived.

Mr. Deputy Speaker : The question is:

"For item (b) of sub-clause (2), the following shall be substituted, namely:

"(b) where all the applicants are individuals, the number of applicants shall not be less than ten, each being a member of a different family, and every one of

them shall possess eligibility to become a member as required under sub-section (1) of section 19:

Explanation :—For the purposes of this clause, the expression 'member of a family' means a wife, husband, father, mother, grand-father, grand-mother, step-father, step-mother, son, daughter, step-son, step-daughter, grand-son, grand daughter, brother, sister, half-brother, half-sister, and wife of brother or half-brother."

The amendment was adopted.

Mr. Deputy Speaker : The question is :

"That clause 6, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 6, as amended, was added to the Bill.

Clause 7

Sri N. Venkataswamy (Paruchuru):–Sir, I beg to move:

"In sub-clause (1) of clause 7 for the words 'if the Registrar is satisfied' substitute the words 'if the application satisfies the following requirements —".

Sri Pillalamarri Venkateswarlu: Sir, I beg to move:

"In sub-clause (1) of clause 7 for the words 'if the Registrar is satisfied' substitute the word 'provided."

Sri P. Rajagopal Naidu : Sir I beg to move :

"In sub-clause (1) (c) of clause 7 delete the words 'and that its registration ..... co-operative movement."

Sri N. Venkataswami : Sir, I beg to move:

"In sub-clause (1) (c) of clause 7 delete the words and hat its registration ..... co-operative movement."

Sri K. L. Narasimha Rao (Yellandu) :- Sir, I beg to move:

"Delete sub-clause (1) (c) of clause 7."

Sri T. K. R. Sarma: Sir I beg to move:

"In sub-clause (1) of clause 7 for the words 'he may register' substitute the words 'he shall register."

Sri Pillalamarri Venkateswarlu : Sir, I beg to move:

"In sub-clause (1) of clause 7 for the words 'he may register..... prescribed' substitute the words 'the Registrar shall register the society and its bye-laws within the time prescribed in the rules."

Sri N. Venkataswami : Sir, I beg to move :

"In sub-clause (1) of clause 7 for the words 'he may register ..... prescribed" substitute the words 'the Registrar shall register the society not later than three months."

Sri A. Venkateswara Rao : Sir, I beg to move :

"In sub-clause (1) of clause 7 for the words 'such time as may be prescribed' substitute the words "within a period of one month from the date of application."

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move:

"In sub-clause (1) of clause 7 for the words 'such time as my be prescribed' substitute the words 'three months."

Sri Pillalamarri Venkateswarlu : Sir I beg to move:

"Add the following as sub-clause (1) (e) of clause 7 :

'In the case of non-credit society, the Registrar may register more than one society in a village provided the conditions laid down in section 6 are being ful-filled."

Sri N. Venkataswami : Sir I beg to move :

"Add the following as sub-clause (1) (e) of clause 7 :

"that the application is from a hamlet of the village which is 3 kilometers away from the village where the society is functioning already."

Sri Pillalamarri Venkateswarlu : Sir, I beg to move:

"In sub-clause (2) of clause 7 for the words 'when the Registrar is not so satisfied' substitute the words 'if for any reason Registrar fails to register the society."

Sri Venkateswara Rao : Sir, I beg to move:

"In sub-clause (2) of clause 7 for the words 'such time as may be prescribed' substitute the words 'a period of one month from the date of receipt of application."

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

"In sub-clause (2) of clause 7 for the words 'such time as may be prescribed' substitute the words 'three months'."

Sri T. K. R. Sarma : Sir, I beg to move :

"Delete sub-clause (2) of clause 7."

Sri P. V. Ramana : Sir, I beg to move :

"Add the following as sub-clause (3) of clause 7:

'If the Registrar refuses to register any society the applicants may appeal to the Government for the registration of the society, whose decision is final."

Sri T. Nagi Reddi : Sir, I beg to move :

"Add the following as sub-clause (3) of clause 7:

'The Registrar may register more than one society in a village.''

Mr. Deputy Speaker: Amendments moved.

శ్రీ యన్. వెంకటస్వామి: అధ్యక్షా, క్లాజు 7 కు మేము ఇచ్చిన సవరణలు చాలాచిన్నవి. వీటిని మంత్రిగారు ఆకగీకరించాలని కోరుతున్నాను. ఈ క్లాజులో "If the registrar is satisfied" అని ఉంది. దానికి బదులు "If the application satisfies the following requirements అని ఉండాలని సవరణ పెట్టాము. ఇప్పుడున్న క్లాజులో "యీ క్రింది కండిషన్స్ fulfil అయినప్పటికి రిజిస్ట్రార్ గారు తన మనస్సుకు నచ్చకపోతే తీసివేయవచ్చునని ఉంది—అట్లాగాక, ఆ కండీషన్స్ fulfil అయినవి కాబట్టి తప్పకుండా రిజిష్టర్ చేయాలనీ నాసవరణ. క్లాజు 7—1—"C" లో and that its registration may not have an adverse effect on the development of the Cooperative movement" అన్న వాక్యం తీసివేయాలని నా సవరణ. అసలు కో-ఆపరేటివ్ మూవ్‌మెంటును వృద్ధిలోకి తేవడానికి కో-ఆపరేటివ్ సొసైటీ వస్తుంది కాబట్టి ,ఇప్పుడు ప్రత్యేకంగా "కో-ఆపరేటివ్ ఉద్యమానికి హాని కలిగించకుండా ఉండినట్లయితే" అని వుండటం మన కో-ఆపరేటివ్ ప్రిన్సిపుల్ కే విరుద్ధమని చెప్పవలసి ఉన్నది. ఇతర కండిషన్స్ fulfil చేయకపోతే ఆ అప్లికేషన్లు త్రోసివేయవచ్చును, కాని కో-ఆపరేటివ్ మూవ్‌మెంటుకు-కో-ఆపరేటివ్ సొసైటీ కొరకు పెట్టుకొన్న అప్లికేషన్ వ్యతిరేకం అవటం మంచిదికాదు. అది తీసివేయమని నేను సవరణ ఇచ్చాను. క్లాజులో "he may register the society and its bye-Laws within such time as may be prescribed" అని ఉంది. As may be prescribed అంటే—ఆ రూల్సులో ఏమివస్తుందో చెప్పలేము. అందుచేత దానికి బదులు "the Registrar shall register the society not later than three months" అని పెట్టాలని కోరుతున్నాను. "May" అని కాకుండా "shall" అని పెడితే ఒకరిప్లయి మనకు తప్పనిసరిగా వస్తుంది. ఆ సొసైటీ 2, 3 నెలలలోపల రిజిష్టర్ అవుతుందనే ఆశ మెంబర్సుకు వుంటుంది. ఇవి చాలా చిన్న సవరణలు—మంత్రిగారు వాటిని ఆమోదించాలని కోరుతున్నాను. నేను ఇంకో సవరణ కూడా ఇచ్చాను—క్లాజు 7 లో సబ్ క్లాజు 1—"C" గా ,'that the application is from a hamlet of the village which is 3 kilometers away from the village where the society is functioning already"

చేర్చాలని సవరణ ఇచ్చాను. మనం పంచాయితి బిల్లులో కూడా 2 కిలోమీటర్స్ దూరంగా ఉంటే చీల్చుకోటానికి అవకాశం యిచ్చాము. అట్లాగే, ఏదైనా ఒక సొసైటీ చీలిపోదలుచుకొంటే, అట్లా చీలిపోవటానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఇవి చాలా చిన్న సవరణలు—వీటిని మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: అధ్యక్షా, నాసవరణలన్నీ మంత్రిగారు చెప్పిన సిద్ధాంతానికి అనుగుణ్యంగా ఉన్నవి. సెలక్టు కమిటీ స్టేజ్‌లో మొట్టమొదట వీటన్నింటిని consider చేశారు, వీటిని ఆలోచించ వచ్చునని చెప్పారు. ఈ act లో ఇదే ముఖ్యమైనది, cooperative society ని రిజిష్టర్ చేయటమే చాలా ప్రధాన మైనది. రిజిస్ట్రేషన్ సక్రమంగా జరిగితే తక్కినవన్నీ క్రమంగా నడుస్తాయి. ఈ 4 రోజుల చర్చలో రిజిస్ట్రేషన్ గురించి చాలామంది సభ్యులు చెప్పారు. అసలు రిజిస్ట్రార్ గారి పవర్స్ ఏమిటి? ఎక్కడ ఉన్నాయ్? ఏభాగంలో ఉన్నాయ్? ఈ విషయాలు చర్చలలో వచ్చాయి. మినిష్టరుగారు చెబుతూ ఇతర రాష్ట్రాలలో ఇంకో విధంగా ఉన్నాయ్; దాని విషయంలో సెహరూగారు చెప్పారుగాని, అది మన రాష్ట్రానికి వర్తించదని చెప్పారు. అసలు సొసైటీ రిజిష్టర్ చేయట మన్నది ప్రధానమైన పాయింట్. అసలు సృష్టికర్త ఎవరు అన్నది ముఖ్యమైన పాయింట్. రిజిష్ట్రార్ సృష్టికర్త. దానిని సృష్టించినపుడే శ్రద్ధ వహించాలి. ఎటువంటి బిడ్డను పుట్టించాలి, ఎట్లా పెంచాలి అన్నది యీ సెక్షన్‌లో చాలా ప్రధానమైనది. If the Registrar is satisfied అన్నారు. "Registrar satisfied" అన్నదానికి ఎంత విలువ యివ్వాలి? రిజిష్ట్రార్ తృప్తిపడినపుడే ఆ సొసైటీ రిజిష్టర్ చేస్తారు. ఆ satisfaction ఎలా వస్తుంది అన్నది ఒక point. క్రింద conditions అన్నీ fulfil అయితే సొసైటీను రిజిష్టర్ చేయటానికి అభ్యంతరం ఉండకూడదు అన్నది నా ప్రధానమైన point. If the Registrar is satisfied అన్న దానికన్నా provided the following conditions are fulfilled, the societies can be registered" అనే రూపంలో తీసుకురావాలన్నది మాయొక్క ప్రధానమైన పాయింటు. అసలు సృష్టించి నపుడే దీనికి తగిన బందోబస్తు లేకపోతే చాలా చిక్కులు వస్తాయి. ఎటు వంటి సొసైటీలు రిజిష్టర్ చేయబడు తున్నాయ్? ఎవరు తీసుకువస్తే రిజిష్టర్ చేయబడు తున్నాయ్? ఎవరు తీసుకు వస్తే రిజిష్టర్ కాబడకుండా పోతున్నది? ముందు వచ్చిన అప్లికేషన్స్ గతి ఏమవుతున్నది? వెనక వచ్చిన అప్లికేషన్స్ గతి ఏమవుతున్నది? ఇవన్నీ చాలాసార్లు మన చర్చలలో చెప్పటం జరిగింది. అప్లి

కేషన్స్ రాగానే-ఆ అప్లికేషన్స్ ఫలానా ఫలానా కండిషన్స్ fulfil కాగానే వెంటనే రిజిస్ట్రార్ satisfy అయినట్లుగా-యీ సొసైటీలు రిజిస్టర్ చేయాలన్నది ఇందులో ప్రధానమైన పాయింట్. ఈ పాయింట్ అంగీకరిస్తే యీ సొసైటీల సృష్టి జరుగుతుంది, ముందు 10 మందితో ఒక అప్లికేషన్ వస్తుంది. తర్వాత ఇంకో 10 మందితో ఇంకో అప్లికేషన్ ; ఇంకో 10 మందితో ఇంకో అప్లికేషన్-ఈ విధంగా అప్లికేషన్స్ వస్తాయి. ఆ అప్లికేషన్స్ రిజిస్ట్రార్ కన్సిడర్ చేస్తారు. If the Registrar is satisfied అన్నది పెద్దపదం. ఆ అప్లికేషన్స్‌లో ఏది రిజిస్ట్రార్‌ను satisfy చేస్తుందో ఎవరూ చెప్పలేరు; ముందు వచ్చిన అప్లికేషన్ సొసైటీని రిజిస్టర్ చేయటానికి అంగీకరించాలని, అలాచేసినపుడే సొసైటీలు రిజిస్టర్ కావటానికి అవకాశం ఏర్పడుతుందని నా అభిప్రాయం క్లాజు 7-1-లో he may register కు బదులు he shall register అని పెట్టాలని కోరుతున్నాను, "may" అంటే "shall" అనే అర్థం ఇంగ్లీషులో ఉంటుందని మంత్రిగారు అనవచ్చును. అటువంటప్పుడు "may" కు బదులు "shall" అన్న పదమే వాడితే సరి పోతుందని నా అభిప్రాయం. 7 వ క్లాజు సబ్‌క్లాజు 2 లో within such time as may be prescribed" అన్నారు. వీటన్నింటికీ రైమ్ యీ బిల్లులోనే prescribe చేయాలని చెబుతున్నాము. రూల్సులో prescribe చేస్తామంటున్నారు. అది చట్టంలోనే పెడితే మరింత స్పష్టంగా ఉండటానికి అవకాశం ఏర్పడుతుంది. స్పష్టంగా ఇన్ని రోజులలోపల సొసైటీ రిజిస్టర్ చేయాలని ; చేయకపోతే ఇన్ని రోజులలోపల తెలియపర్చాలని" యీ బిల్లులోనే పెట్టాలని కోరుతున్నాను. అట్లా పెట్టినపుడే యీ చట్టం కాంప్రహెన్సివ్‌గా ఉంటుంది, ఈ సొసైటీలు నిర్మించేటప్పుడు ప్రధానమైన జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉందని మరొకసారి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ ను పెట్టిన సవరణలు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, నేను ఒక గ్రామంలో ఒక సొసైటీ కన్నా ఇంకా ఎక్కువ సొసైటీలకు కూడా అవకాశం ఇవ్వాలని యీ క్లాజు 7 కు సవరణ ఇచ్చాను, మంత్రిగారు జనరల్ డిస్కషన్ సందర్భంలో ఒక సొసైటీకన్నా 2, 3 సొసైటీలకు అవకాశం ఇస్తే, గవర్నమెంట్ షేర్ కాపిటల్ గాని ; ఇతరత్రా ఇచ్చే సౌకర్యాలు అన్ని సొసైటీలకు ఇవ్వడానికి సాధ్యం కాదు కాబట్టి ఒక గ్రామంలో ఒక సొసైటీ కన్నా ఎక్కువ ఉండటానికి వీల్లేదని వారు చెప్పారు. ఒక గ్రామంలో ఒక విలేజ్ సొసైటీ కన్నా 2 విలేజ్ సొసైటీలు రావటంవల్ల గవర్నమెంట్ షేర్ కాపిటల్ ; ఇతరత్రా సౌకర్యాలు అన్ని సొసైటీలకు అంద

చేయటం కష్టం కావచ్చును. ఉదాహరణకు ఒక గ్రామంలో రెండు విలేజ్ క్రెడిట్ సొసైటీలకు అవకాశం ఉంటుందా ? లేదా ? ఒక విలేజ్ క్రెడిట్ సొసైటీ మల్టీపర్పస్ సొసైటీకి 5 వేల రూపాయల షేర్ కాపిటల్ ప్రభుత్వం ఇవ్వవచ్చును అదే గ్రామంలో ఇంకో విలేజ్ క్రెడిట్ సొసైటీ-మల్టీపర్పస్ సొసైటీ పెట్టుకొన్న. ప్పుడు-దానికి 5 వేల రూపాయిల పేరుకాపిటల్ కొరకకపోవచ్చును, కాని వారు డిపాజిట్స్ ద్వారా, తమ ఆస్థులను సెంట్రల్ బ్యాంకులో మార్ట్‌గేజ్ పెట్టి, వారు ఆదాయం సమకూర్చుకొని వ్యవహారం చేసుకోటానికి సభ్యులకు అప్పులిచ్చు కోటానికి అవకాశం ఉంటుంది. గవర్నమెంట్ షేర్ కాపిటల్ మీదనో, గవర్న మెంట్ సహాయం మీదనో ఆధారపడి సొసైటీ పెట్టుకోవటమనేది కాకుండా, సభ్యులు వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడి, సెంట్రల్ బ్యాంకునుండి ఆస్థులు మార్ట్‌గేజ్ పెట్టి డబ్బు తెచ్చుకొని ఇంకో సొసైటీ పెట్టుకొంటా మంటే-అటువంటి వారికి రెండవ సొసైటీ ఇవ్వటానికి అవకాశం కల్పించాలి. అటువంటి వాళ్లకు రెండవ సొసైటీ యివ్వటానికి అవకాశం ఉండాలి, ఇదివరకు గవర్నమెంటు ఒక గ్రామంలో రెండు సొసైటీలు encourage చేసిందా లేదా ? చేసినది. నరసన్న పేట తాలూకాలో పాపన్నపేట అనే గ్రామం ఉన్నది. అక్కడ రెండు సొసైటీలు పెట్టారు. వద్దని ఆనాడు అక్కడి ప్రజలు వాదించారు. అయినా రెండు సొసైటీలు పెట్టారు. రెండు సొసైటీలకు area of the population is same. Two societies have been registered. Principle గా అలా ఒప్పుకోడానికి వీలు లేదని అంటున్నారు. కాని ఆ ప్రకారంగానే చేయడం జరిగింది. There are two societies working in a taluk. in the same village. They have been registered duly by the Registrar. ఆ సూత్రాన్ని ఆచ రణలో అమలు పరుస్తున్నపుడు చూనిని అందులో పెట్టుకుంటే తప్పు ఏమీలేదు. Subsidy కావాలని, share capital కావాలని, అటువంటిది ఉండాలని ఏమీలేదు. ఇంకొక ప్రధానమైన విషయం clause 7, Select Committee స్థాయిలో కూడా చెప్పడం జరిగింది. Select Committee సమయంలో యింకా ప్రమాదకరంగా ఉండేదానిని తగ్గించారు. clause 7 లో If the Registrar is satisfied-his satisfaction is subject to the fulfilment of clauses (a), (b), (c), and (d)-he has no discretion ; he has to register the society. (a)ను fulfil చేయవచ్చు. (b) ని fulfil చేయవచ్చు. (d) ని fulfil చేయవచ్చు. కాని (c) ని fulfil చేయడం కష్టం. What is that (C) ?—that such society is likely to be economically sound. (a) can be fulfilled according to the

conformation of the requirements as laid down under the Act. (b) can be satisfied if it is according to the objects of the Act. Then (d) requires that the proposed bye-laws are not contrary to the provisions of the Act. మీరు model byelaws యిస్తారు. ఆ byelaws నే మేము adopt చేస్తాము కాబట్టి అందులో కూడ చిక్కు రాదు. Can that society be likely to be economiclly sound'? That is very difficult, at the initial stage, to satisfy the Registrar. మళ్ళీ యివన్నీ fulfil అయికూడా ఆయన discretion కు వదలి పెట్టడం అంటే Naturally the society will never be registered. If the Registrar is not satisfied or does not like the society, then such a society will not be registered. పంజాబ్ పంచాయితీ యాక్టు చూసుకోండి. Clause (C) అనేదిలేదు. అది చాల కష్టం. 10 మంది సభ్యులతో సొసైటీ యిస్తున్నారు. $10 \times 5 = 50$ రూపాయల share capital తో అవకాశం యిస్తున్నారు. 50 రూపాయల share capital తో ఒక సొసైటీ economically sound గా ఉంటుందని judge చేసేందుకు measuring rod ఏమి ఉన్నది ? ఏమీ లేదు. Purely you are leaving the entire matter to the discretion of the Registrar so that the discretion can be used in any manner he likes అందువలన clause (c) తీసివేయాలి. తదుపరి Where clauses (a), (b) and (d) are being complied with, the Registrar has no option except to register the society. అనేది తప్పని సరిగా ఉండాలి.

రెండవ amendment.....

If he is not satisfied, then he will refuse. If he refuses it, then he will intimate the matter to the applicants. Within what time will he intimate ? That has been left to the prescription. There at least members wanted to know the probable time which will be provided in the rules or suggested that the period could be provided in the Act itself, instead of leaving the matter to the prescription. There also we have given an amendment that at least it must be intimated within one month. So, as far as these three amendments are concerned, I hope, the hon. Minister will accept them, as this is the most important clause.

(శ్రీ వి. సత్యనారాయణ : అధ్యక్షా, నేను రెండు amendments యిచ్చాను. సభ్యులందరు దానికి సంబంధించి మాట్లాడినారు. మంత్రిగారు ఈ amendment ను అమోదిస్తారని నేను అనుకుంటాను గత మూడు రోజులనుంచి జరుగుతున్న చర్చలలో ఒక విషయము controversial problem అయింది. సర్వాధికారాలు రిజిస్ట్రార్‌కు యిచ్చారని ప్రతిపక్షంవారు అంటే వారు ఆక్షేపించారు. ఈ clause ఒక్కటే మనం జాగ్రత్తగా analyse చేస్తే మేము చెప్పిన విషయం యదార్థమని మంత్రిగారు ఒప్పుకోక తప్పదు. If the Registrar satisfies అని 4 క్లాజులు పెట్టి అవన్నీ fulfil చేసినప్పటికీ he may register the society అని యిక్కడ మరల ఆయన యొక్క discretion కే వదలిపెట్టడం జరిగింది. 4 నిర్బంధాలు పెట్టారు. అన్నిటిని సొసైటీ satisfy చేస్తున్నది. అయినప్పటికీ Registrar satisfy అయితేనే register చేయవచ్చుననడం సర్వాధికారాలు రిజిస్ట్రార్‌ చేతిలో పెట్టడమా కాదా అనేది జాగ్రత్తగా ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ క్లాజులన్నీ satisfy అయినప్పుడు ఇంకా may, అనవలసిన అవసరం ఎందుకు ఉన్నదో నాకు అర్థం కావడంలేదు. దీనివల్ల పూర్తి అధికారాలు రిజిస్ట్రార్‌కు యిస్తున్నారు. ఒక సొసైటీ register చేయాలన్నా, చేయనక్కర లేకపోయినా ఎప్పుడైతే అధికారం యిచ్చారో అప్పుడు రాజకీయ అవసరాలు తీర్చుకోవడం కోసం అందులో కొంతమందిని రద్దుచేయవచ్చు, కొంతమందిని ఆమోదించవచ్చు. అటువంటి ప్రమాదం లేకుండా ఈ rules కు లోబడి సమానావకాశాలు రావడంకోసం 'may' అనేది తీసివేసి 'shall' అని add చేసి ఆ clause (c) ని కొంత modify చేయవలసియున్నది. ఇవన్నీ పూర్తి అయినప్పటికి 'may' ఉండడంవల్ల దీనియొక్క స్పిరిటే పోతుంది. కాబట్టి 'shall'add చేయవలెనని, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ టి. కె. ఆర్. శర్మ : నేను రెండు amendments యిచ్చాను. clause 7 లో

(a) that the application conforms to the requirements laid down by this Act and the rules;

(b) that the objects of the society seeking registration are in accordance with section 4;

(c) that such society is likely to be economically sound and that its registration may not have an

adverse effect on the development of the co-operative movement, and

(d) that the proposed bye-laws are not contrary to the provisions of this Act and the rules;

he may register the society and its bye-laws within such time as may be prescribed.

ఇవన్నీ satisfy అయితే వీటన్నిటికి conform అయే ఉండే applications ను "The Registrar may register the society within such time" అని చెప్పారు. అట్లా కాకుండా ఇవన్నీ comply అయితే Registrar option లేకుండా తప్పకుండా register చేసి తీరవలెననే పద్ధతి ఉండడం ఎంతైన అవసరం. sub clause (2) omit చేయాలని amendment యిచ్చాను. "where the Registrar is not satisfied...." . ఈ Satisfaction అనేది ఎంతవరకో బోధపడడం లేదు. (a) (b) (c) (d) ఈ 4 క్లాజులు—He may register అనే పదం యిక్కడపెట్టి మరల sub. clause (2) కి వచ్చేటప్పటికి ఏమి అవుతోంది?

Sub-clause (2) says, 'Where the Registrar is not so satisfied...' What is the connotation of the words 'so satisfied' and what is the extent of this satisfaction? Can he right away ignore all the provisions which have been there under the Act. That danger is there. Therefore, it is the contention of the Opposition that all the powers have been vested in the Registrar, though it was tried to be countered by the hon. Minister. Here is a particular clause wherein the utmost p ower has been vested in the Registrar and if my amendments are accepted there is no such danger and I hope that the hon. Minister will be pleased to accept the amendments.

Sri K. Mara Reddy : Sir, I have given one amendment to clause 7 Clause 7 gives powers to the Registrar to register the society with some discretion. If he is satisfied with so many conditions, he may register the society. It gives discretionary powers to the Registrar. So,

there is every chance that the Registrar may try to stop the registration by using discretionary powers under sub-clause 1 (c) which requires that the society "is likely to be economically sound and that its registration may not have an adverse effect on the development of the co-operative movement." So, this is almost a discretionary power to the Registrar which can be used to stop the registration of the society. My amendment is to delete the words "and that it's registration may not have an adverse effect on the development of the co-operative movement" in sub-clause 1 (c). I request the hon. Minister to accept my amendment.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మిత్రులు చెప్పిన వాటిన్నిటితో నేను ఏకీభవిస్తున్నాను "shall" వచ్చినా ఏవీకూడ గవర్నమెంటు బస్సుకోను అంటే నా amendment నైనా అంగీకరించమని అడుగుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితులలో "within such time as may be prescribed" అని రిజిస్ట్రారుకు సర్వాధికారాలు యిస్తున్నారు. ఎప్పుడైన చేయవచ్చు. లేకపోతే ఆ rules లో ఎదో పెడతామని అంటున్నారు. అట్లా కాకుండా మూడు నెలలులోగా రిజిస్టర్ చేయడమో, లేకపోతే register చేయము అని inform చేయడమో జరగాలి. అలా అయితేమాకు యిది లాభంలేదని వదలుకోవడమో, లేకపోతే పనిచేయడానికి కార్యక్రమం పుచ్చుకోవడమో జరిగిపోతుంది. లేకపోతే life అంతా suspension లో ఉంటుంది, అందువల్ల definite గా three months లోగా రిజిస్టర్ చేయాలని, చేయకపోతే inform చేయాలని నేను amendment పెడుతున్నాను. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

Sri Ramachandra Rao Deshpande: Mr. Speaker, Sir I am not going to dwell upon the merits of the clause and all that has been said about it. I would only say that in every sub-clause of this clause, there is an unreasonable restriction that has been imposed. This type of unreasonable restriction cannot be put in order that the societies and the unions do not function independently or are not allowed to function at all. So, the restrictions envisaged being unreasonable, infringe Article 19 of the Constitution and the whole clause is unconstitutional. I have to

submit, Sir, that since sub-clause (c) in particular imposes unreasonable restrictions, it may be deleted as proposed by members in their amendments.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ కోపరేటివ్ ఉద్యమంలో తగాదాలన్నింటినీ సృష్టించడానికి గాని, పరిష్కరించడానికి గాని ఆధారమైన క్లాజు యిది. రిజిస్ట్రేషన్ విషయంవున్నది. బెజవాడ తాలూకాలోని ఒక సొసైటీ విషయం వచ్చింది. సొసైటీ రిజిష్టర్ కాకముందే. అప్పుడే రిజిస్ట్రార్ ఆఫీసులో కాగితం ఇచ్చి, రిజిష్టర్ అయిన సొసైటీలు చూస్తున్నాం. ఇదే పద్ధతి యిక ముందుకూడా కొనసాగాలి. అట్లా కొనసాగకుండా చూడాలంటే దానికి కొన్ని కండిషన్స్ పెట్టాలి. ఆ కండిషన్స్ అన్నీ పూర్తిచేస్తే రిజిష్టర్ చేయాలి. ఇదీ యీ అమెండమెంటు యొక్క సారాంశం. దీనికి సంబంధించి యిందులో వున్న wording చాలా had గా వున్నది. 'If the Registrar is satisfied' అని వుంది. అలా గాకుండా యీ కండిషన్స్ అన్నీ పూర్తి చేసినట్లయితే వెంటనే రిజిష్టర్ చేయాలి. అందువలన 'provided' అని చెబితే బాగుంటుంది. రిజిస్ట్రార్ గారికి చాలా అధికారాలు యిస్తున్నారని non-official world అంతా గోలపెడుతున్నది ఇలా ఏర్పాటు చేసినట్లయితే దానిని కొంతవరకైనా meet కావడానికి వీలవుతుంది. చారు చెబుతున్నది యిందులో ఏమీ మార్పుశంలేదు. 'provided' అని పెట్టాలని మాత్రం కోరడం జరుగుతున్నది.

అలాగే నాన్-క్రెడిట్ సొసైటీలున్నాయి. ఇవి కేవలం లోన్స్ కొరకే ఏర్పడినవికావు. లేబర్ కాంట్రాక్ట్ సొసైటీలున్నాయి అలాగే యింకా అనేకం వున్నాయి. ఇలాంటివి గ్రామాలలో అనేకం వుండడానికి అవకాశం వుంటుంది. వీటికి కూడా కొన్ని ప్రొవిజన్స్ ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. అందు చేతనే, ప్రత్యేకంగా యీ అమెండుమెంటు యివ్వడం జరుగుతున్నది. అయితే, యిది లేకపోతే రిజిస్ట్రార్ గారు రిజిష్టర్ చేయరా, అని అడగవచ్చును. అలాగే refuse చేయడానికి కూడా అస్కారమున్నదని మనవిజేస్తున్నాను. Refuse చేసే అస్కారం లేకుండా చేయాలనేదే మా సవరణయొక్క ఉద్దేశం. వీటన్నింటినిగాని, కొన్నింటినిగానైనా అంగీకరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. వి. రమణ : అధ్యక్షా, క్లాజులోనే నా ప్రసంగం కూడా ఒకటి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ [illegible] క్లాజును [illegible] అంగీకరించక

పోతే. ఇందులో అప్పీలుకు కూడా అవకాశం లేదు. If the Registrar refuse to register any society the applicants may appeal to the Government for the registration of the Society". ఈవిధంగా పెడితే ఆ ఆస్కారం కలుగుతుంది. కనుక, కనీసం అప్పీలుకైనా అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న : అధ్యక్షా, క్లాజు 19 సెక్షన్ 3 లో "No Society shall without sufficient cause—membership to any person duly qualified thereof and the provision of this Act and its bye-laws. Where admission is so refused...the expiration of such period" అని వుంది. ఇందులో 'where admission is so refused...the expiration of such period' వరకు delete చేయవలసిందిగా కోరుతున్నాను. సాధారణంగా, ఎవరైనా రిజిస్టర్ చేయవలసిందిగా కోరినప్పుడు, అందులో ఏవైనా ఎప్పులుంటే వాటిని rectify చేసి, రిజిస్టర్ చేసినట్లుగా చూడాలి. ఏకారణంతోనైనా దానిని refuse చేసే అవకాశం వుండకూడదు. అన్ని అర్హతలు వుండేట్లు చూసి, రిజిస్టర్ చేయవలసిందిగా కోరుతున్నాను. అందుకుగాను దీనిని delete చేయవలసిందిగా మనవిజేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఇవన్నీ కొంచెం అనుమానాలపై వచ్చే అబ్జెక్షన్స్ తప్ప మరేమీ కాదని మనవిజేస్తున్నాను. ఈ క్లాజుపై జాయింట్ సెలెక్టు కమిటీలో క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. సెలెక్టు కమిటీ రిపోర్టు యొక్క పేజీ 102 ఒకసారి చూడవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

The Committee also decided to incorporate the relevant provision of the Maharashtra Act, for the exisiting clause 7 (1) (c), namely, that such a society is likely to be economically sound and that it may not have an adverse effect on the development of co-operation. The Committee then took up the question of time-limit within which the Registrar should register the society. The Committee decided that provisions in respect of time-limit for registration of a society should be incorporated in the rules to be framed under the Act, namely, that for primary societies the time-limit should be two months either for registration or rejection and in the case of other societies

should be six months. Subject to the above modifications, clause 7 was adopted.

ఏ సొసైటీ అయినా రిజిస్టర్ కావలయునన్నప్పుడు, ఒక authority కి, రిజిష్ట్రారు గానివ్వండి, డెప్యూటీ రిజిష్ట్రార్ కి delegated authority కానివ్వండి, ఎవరి కైనాసరే—subject to satisfaction అనేది వుండాలి. దీనిపై సెలెక్టు కమిటీలో క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. రిజిష్ట్రార్ కానివ్వండి, రెజిష్ట్రార్ డెలిగేట్ చేసిన అథారిటీ కానివ్వండి, వారు రిజిస్టర్ చేసేప్పుడు అది సౌండ్‌గా వున్నదా లేదా యితర అంశాలు ఎలా వున్నాయి అనేవిషయంలో వారు satisfy కావాలి. అది వదిలిపెట్టేసి గాలిలో వుండడానికి వీలులేదు. అంతేగాక, యీ క్లాజులోనే పెట్టాము, అవి సరిగా లేకపోయినట్లయితే రిజిస్ట్రార్‌గారు ఏమిచేయాలి అనేది. "Where the Registrar is not so satisfied, he shall communicate by registered post the order of refusal together with the reasons thereof to such of the applicants and with in such time." అని మనం యిందులో ప్రాసుకున్నాం. అంటే ఏమిటి? ఏదైనా సొసైటీ రిజిష్టర్ కావలసినప్పుడు economical soundness వున్నదా, లేదా, మెంబర్సు ఎలా వున్నారు, మొదలైన విషయాలపై ఆలోచించి, he must give reasons and that is appealable to Government. ఏదో వారు ఆర్‌బిట్రరీగా చేస్తారని అనుకొనడానికి వీల్లేదు. కాబట్టి ఆ అనుమానం పెట్టుకొనవలసిన అవసరం లేదు. 'He may register' అని ఎందుకు పెట్టారన్నారు, మరల ఒకసారి సెలెక్టు కమిటీలో చర్చలను వారి జ్ఞాపకానికి తెస్తున్నాను. మహారాష్ట్ర ఆక్టులో, మద్రాసు ఆక్టులో కూడా యిట్లాగే వున్నది. అక్కడకూడా వారు 'may' అనే పదాన్ని వాడుకున్నారు. నేను మన లీగల్ డిపార్టుమెంటువారి అభిప్రాయాన్ని కూడా తీసుకున్నాను. 'May' అంటే—ఆయన యిష్టంవచ్చినట్లుగా చేయడమనికాదు. If the Registrar is satisfied, it shall be the duty of the Registrar to register the society ఎక్కడయినా 'may' అని వుంటే అది 'shall' అని అభిప్రాయం కూడా నాకు వచ్చింది. దానినిగురించి మీరు ఏమీ అనుకోవద్దు. ఏదో, ఆర్‌బిట్రరీగా రిప్యూజ్ చేస్తారని అనుకొనడానికి వీల్లేదు. He must give the reasons and that matter is also subject to appeal to the Government. Therefore, we must ignore that. కనుక, వారి యిష్టంవచ్చినట్లుగా చేస్తారని అనుకొనడానికి వీల్లేదు. రూల్సులో అన్నివిషయాలు పొందుపరుస్తారు. చిన్న క్రెడిట్ సొసైటీలు అయితే 2, 3 మాసాలలో రిజిష్టర్ చేయాలని, పెద్ద సొసైటీలయినట్లయితే 6 మాసాలలోపల చేయాలనిపెడితే బాగుంటుంది.

ఆ ప్రకారంగానే జరుగుతుంది. ఇది అవసరమైన అనుమానాలుతప్ప వేరేమీకాదని మనవిజేస్తున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ : అధ్యక్షా, మంత్రిగారు 'may' కు అర్థం 'shall' అని చెప్పినతర్వాత యిన్ని doubts వస్తున్నప్పుడు వారు 'shall' అని పెడితేనే సరిపోతుందిగదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా. ఆర్థికమంత్రిగారు 'may' 'shall' అవుతుంది అన్నారు. పంచాయితీ బిల్లు వచ్చినప్పుడు 'may' 'may' యే. 'shall' 'shall' యే అన్నారు. రెండు ఒకటి కాదు అన్నారు. ఇప్పుడు, 'కోఆపరేటివ్స్ బిల్లు వచ్చినప్పుడు 'may' 'shall' అవుతుంది అంటున్నారు.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ : అక్కడ 'may', యిక్కడ 'shall' అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు agree అయినప్పుడు దానిని అనుశాసనంగా కాకుండా శాసనంలోనే పెడితే బాగుంటుందిగదా. 8 మాసాలు చిన్నవాటికి, 8 నెలలు పెద్దవాటికి అన్నారు. మేము 2 నెలలు చిన్న సొసైటీలకు, పెద్ద సొసైటీలకు 9 నెలలు అంటున్నాము. ఆవిధంగా యిందులో పెడితే బాగుంటుందని మనవిజేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య : అధ్యక్షా, ఇందులో 'may' అనేది 'shall' ఎట్లా అవుతుందో అర్థంకావడంలేదు. 'May' అనేది discretionary, shall అనేది mandatory.....

Mr. Deputy Speaker : You have already given your opinion.

అయి అర్థం ఉందనుకొన్నప్పుడు prolong చేసి 'మా అర్థం యిది' అంటే నేనేమి చెప్పగలను ?

Mr. Deputy Speaker: The question is

